:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 27.11.2022 ::

:: గానం : డా॥ కొమాండూరి వేంకటకృష్ణ, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల ::

**01.** పల్లవి : అలమేలు మంగ నీ వభినవ రూపము । జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా ॥
అలమేలు మంగ నీ వభినవ రూపము । జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా ॥
॥ అలమేలు ॥

**02.** చరణం : గరుడాచలాధీశు ఘన వక్షమున నుండి । పరమానంద సంభరితవై ।
నెరతనములు చూపి నిరంతరము నాథుని । హరుషింపఁగఁ జేసితి గదమ్మా ॥
॥ అలమేలు ॥

**03.** చరణం : శశి కిరణములకు చలువల చూపులు । విశదముగా మీఁద వెదచల్లుచు ।
రసికత పెంపునఁ కరఁగించి ఎప్పుడు నీ । వశము చేసుకొంటి వల్లభునోయమ్మా ॥
॥ అలమేలు ॥

**04.** చరణం : రట్టడి శ్రీ వేంకట రాయనికి నీవు । పట్టపు రాణివై పరఁగుచు ।
వట్టిమాఁకులిగిరించు వలపు మాటల విభు । జట్టిగొని వురమున సతమైతివమ్మా ॥
॥ అలమేలు ॥

\- - -

:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 27.11.2022 ::

:: గానం : డా॥ కొమాండూరి వేంకటకృష్ణ, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల ::

**01.** పల్లవి : అలమేలు మంగ నీ వభినవ రూపము । జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా ॥
అలమేలు మంగ నీ వభినవ రూపము । జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా ॥
॥ అలమేలు ॥

**02.** చరణం : గరుడాచలాధీశు ఘన వక్షమున నుండి । పరమానంద సంభరితవై ।
నెరతనములు చూపి నిరంతరము నాథుని । హరుషింపఁగఁ జేసితి గదమ్మా ॥
॥ అలమేలు ॥

**03.** చరణం : శశి కిరణములకు చలువల చూపులు । విశదముగా మీఁద వెదచల్లుచు ।
రసికత పెంపునఁ కరఁగించి ఎప్పుడు నీ । వశము చేసుకొంటి వల్లభునోయమ్మా ॥
॥ అలమేలు ॥

**04.** చరణం : రట్టడి శ్రీ వేంకట రాయనికి నీవు । పట్టపు రాణివై పరఁగుచు ।
వట్టిమాఁకులిగిరించు వలపు మాటల విభు । జట్టిగొని వురమున సతమైతివమ్మా ॥
॥ అలమేలు ॥

\- - -